# REVIEW 9

## Lesson 54

### తెల్లవారటం – పొద్దుగూకటం

### DAWN AND DUSK

వినోద్ : నాన్నగారూ! తెల్లవారటం అంటే ఏమిటి? పొద్దుగూకటం అంటే ఏమిటి? మా క్లాసు పిల్లలు తలా ఒక అర్థం చెప్తున్నారు.

Father! What does *tellavāraṭaM* mean and what does *poddugūkaṭaM* mean? Children of our class are giving different meanings.

రావు : సూర్యుడు ఉదయిస్తున్నప్పుడు తెల్లవారుతున్నది అంటాం. ఉదయించిన తర్వాత తెల్లవారింది అంటాం.

While the Sun rises, we call it the *day-break*. After the sunrise we call it *morning*.

| | | | |
|---|---|---|---|
| వినోద్ | : | అయితే, తెల్లవారటం అంటే చీకటి పోయి వెలుతురు రావటం అన్న-మాట! అంటే పగలు కావటం. | Then day-break means emergence of light after darkness vanishes. In other words, *pagalu kāvaṭaM* |
| రావు | : | 'పగలు అయింది' అనకూడదు. అలా ఎవరూ అనరు. 'తెల్లవారింది' అంటారు. | You should not say *pagalu ayiMdi*. Nobody says so. People say *tellavāriMdi*. |
| వినోద్ | : | మరి పొద్దుగూకటం అంటే ఏమిటి? | Then what does *poddu-gūkaṭaM* mean? |
| రావు | : | పొద్దు అంటే సూర్యుడు అని అర్థం. | *Poddu* means the Sun. |
| వినోద్ | : | సూర్యుణ్ణి 'పొద్దు' అని అనటం నేను వినలేదే! | I never heard anyone calling the Sun *poddu*. |
| రావు | : | సూర్యుణ్ణి పొద్దు అని ఎవరూ అనరు. కాని 'పొద్దుగూకింది' అనే మాటలోని 'పొద్దు' కు 'సూర్యుడు' అని అర్థం. పొద్దు పొడిచింది అంటే సూర్యోదయం అయింది అని అర్థం. పొద్దెక్కింది అంటే సూర్యుడు సూర్యుడు ఉదయించి కొంచెం పైకి వచ్చాడు అని అర్థం. పొద్దు వాలింది అంటే సాయంత్రం అయింది అని అర్థం. పొద్దు గూకింది అంటే సూర్యాస్తమయం అయింది అని అర్థం. పొద్దు పోయింది అంటే సూర్యుడు అస్తమించి చాలా సేపు అయింది అని అర్థం. | No one calles the Sun *poddu*. But in the expression *poddu gūkiMdi 'poddu'* means the Sun. *Poddu poḍiciMdi* means the Sun rose (dawn). *PoddekkiMdi* means the Sun rose and is up in the sky. *Poddu vāliMdi* means the Sun is coming down (evening). *Poddu gūkiMdi* means the Sun has set. *Poddu pōyiMdi* means the Sun has gone (it is long after the sunset). |

| | | |
|---|---|---|
| వినోద్ : | ఇప్పుడు అర్థమైంది నాన్నగారూ! రేపు మా మాష్టరుగారు అడిగితే సరిగ్గా చెప్పగలను. తక్కినవాళ్ళు చెప్పలేరు. | Now I understand, father! If my teacher asks me tomorrow, I can answer correctly. Others cannot answer. |
| రావు : | ఎందుకు చెప్పలేరు? | Why can't they answer? |
| వినోద్ : | ఇవన్నీ మీరు వాళ్ళకు చెప్పలేదు గదా! | Because you did not explain all these things to them. |
| రావు : | సరే! పద, అన్నం తిందాం. | Okay! Let us go and have our meal. |
| వినోద్ : | నాన్నగారూ! ఇప్పుడు ఇక్కడ మధ్యాహ్నం అయింది కదా! అమెరికాలో తెల్లవారుజాము అయి వుంటుందట! మా మాష్టరుగారు చెప్పారు. | Father! Now it is afternoon here. It seems that it will be early morning in America. Our teacher siad this. |
| రావు : | అవును. | Yes. |
| వినోద్ : | ఈ ప్రశ్న రేపు పరీక్షలో రావచ్చట. అలా ఎందుకు అవుతుంది నాన్న-గారూ? | This question may appear in the examination tomorrow. Why does it happen like that, father? |
| రావు : | ఇంత కష్టమైన ప్రశ్నలు మీ క్లాసు వాళ్ళను అడగకపోవచ్చు. కాని తెలుసుకోటం వల్ల జ్ఞానం పెరుగు-తుంది. | Your class children may not be asked such difficult questions. But you can improve your knowledge by knowing it. |
| వినోద్ : | మీరు చెప్పండి నాన్నగారూ! చెప్తే నాకు బాగా అర్థమవుతుంది. తర్వాత చదవక్కర్లేదు. | Then, father, tell me. If you tell me, I can understand better.I need not read it later. |

| | |
|---|---|
| కమల : వినోద్! రా అన్నం తిందువుగాని. | Vinod! Come on, you will eat your food. |
| వినోద్ : ఇప్పుడు నాకు ఆకలిగా లేదమ్మా! తర్వాత తింటాను. | Now I am not hungry, mother. I will eat later. |
| రావు : ఆకలి ఉన్నా లేకపోయినా వేళకు అన్నం తినాలి. | Whether you are hungry or not, you should eat on time. |
| వినోద్ : ఇప్పుడు నాకీ పాఠం చెప్పండి నాన్నగారూ! | Now you teach me this lesson, father! |
| రావు : అలాగే చెప్తాను. పద, అన్నం తిందాం. అన్నం తిన్న తర్వాత చెప్తాను. | Okay! I will teach. But let us eat food. I will teach after eating. |

## EXERCISES

**a.** Fill up the blanks with either చెరి or తలా.

1. శర్మా సుబ్బారావూ .............. ఒక పుస్తకం తీసుకున్నారు.
2. గోపాలరావు, సరోజ, సుశీల ............ నాలుగు రూపాయలు తీసుకున్నారు.
3. శ్యామల, కమల, ప్రభ, సరోజ ............... పది పాటలు పాడారు.
4. వాళ్ళిద్దరూ .......... రెండు సార్లు సుబ్బారావు ఇంటికి వెళ్ళారు.

**b**. Fill up the blanks with the గల forms of the verbs given in the parentheses.

1. గిరి ఇంగ్లీషు .................. (మాట్లాడు) 4. వాళ్ళు మీ బాకీ ................ (తీర్చు)
2. పద్మ సోమవారం ................ (రా) 5. నువ్వు ఈ పాఠం .............. (చదువు)
3. మనం అక్కడి దాకా ................(నడుచ్) 6. పిల్లలు చెట్లు .................. (ఎక్కు)

**c**. Change the following sentences into negatives by using –అకపోవచ్చు.

1. శర్మ సాయంత్రం మనతో సినిమాకు రావచ్చు.
2. శారద ఈ రాత్రి పాటలు పాడవచ్చు.

3. ఇప్పుడు ఆయన మనల్ని పిలవవచ్చు.
4. ఇవ్వేళ రైలు టైముకు బయల్దేరవచ్చు.
5. కమల ఈ సంవత్సరం పరీక్ష పాసుకావచ్చు.

**d**. Change the following sentences into prohibitives by using -కూడదు.

1. సుశీల యివ్వేళ రావచ్చు.
2. శారద సుశీలతో మాట్లాడాలి.
3. కమల ఈ తలుపులు తెరవాలి.
4. ప్రభ కమల దగ్గర డబ్బు తీసుకోవాలి.

**e**. Change the following questions as shown in the model

**Model** నువ్వు శర్మను ఎప్పుడు పిలిచావు? (రైలు వచ్చింది)
రైలు వచ్చిందో లేదో నేను శర్మను పిలిచాను.

1. నువ్వు ఆఫీసు నించి ఎప్పుడు వెళ్ళిపోయావు? (ఐదు గంటలైంది)
2. జనం ఎప్పుడు గుమికూడారు? (ఆఫీసు తెరిచారు)
3. వాన ఎప్పుడు వచ్చింది? (నేను బయటికి వచ్చాను)
4. గోపాలరావుకు ఎప్పుడు నిద్రపట్టింది? (సినిమా మొదలైంది)

**f**. Pick out the pairs of words from the following list. The pairs should be comprised of opposite words like పెద్ద, చిన్న.

| | | | |
|---|---|---|---|
| తెల్లవారటం | సులభం | వదులు | కొను |
| కష్టం | పట్టుకో | అమ్ము | పొద్దుగూకటం |

**g**. Identify words which have more than one meaning from the following list and give their menings.

| | | | |
|---|---|---|---|
| కుట్టు | ఇటీవల | రాయి | నడవలేదు |
| మెట్టు | చెప్పు | పళ్ళు | అమ్ము |

**h**. Combine the following pairs of sentences as shown in the model.

**Model (i)** రమకు పాట పాడటం ఇష్టం లేదు. కాని పాడింది.
రమ పాట పాడాల్సొచ్చింది.

1. శ్యామలకు నిన్న ఊరికి వెళ్ళటం ఇష్టం లేదు. కాని వెళ్ళింది.
2. పద్మకు రమను పిలవటం ఇష్టం లేదు. కాని పిలిచింది.

3. విశ్వనాథం గారికి నా దగ్గర డబ్బు తీసుకోటం ఇష్టం లేదు. కాని తీసుకున్నారు.
4. సరోజినికి నిన్న వీణ వాయించటం ఇష్టం లేదు. కాని వాయించింది.

**Model (ii)** శర్మ యిక్కడికి వచ్చాడు. అందువల్ల రవి మాట్లాడలేదు.
శర్మ యిక్కడికి రావటం వల్ల రవి మాట్లాడలేదు.

1. పాప ఏడ్చింది. అందువల్ల ఆమె ఆఫీసుకు ఆలస్యంగా వచ్చింది.
2. శారద వద్దన్నది. అందువల్ల రమ రాలేదు.
3. రైలు లేటు అయింది. అందువల్ల శర్మ ఇంకా రాలేదు.

**i**. Rewrite the following sentences using అట.

1. గోవిందు ఇవ్వేళ ఇంటికి రాలేదు.
2. కమల ఇప్పుడు పాట పాడాలి.
4. శారద మొక్కలకు నీళ్ళు పోస్తోంది.
5. గోపీ రవీ మాట్లాడుకుంటున్నారు.

**j**. Build up the conversations as shown in the model.

| | | | |
|---|---|---|---|
| | రవి | : | సుశీల వచ్చిందా? |
| | శర్మ | : | వచ్చి ఉండవచ్చు. |
| | రాము | : | అప్పుడే వచ్చి ఉండదు; ఇప్పుడు వస్తూ ఉంటుంది. |
| 1. | కమల | : | శారద చేస్తున్న పని పూర్తి అయిందా? |
| | సుశీల | : | ..................................... |
| | మాధవి | : | ..................................... |
| 2. | మోహన్ | : | మధు అరిటిపళ్ళు తెచ్చాడా? |
| | వినోద్ | : | ..................................... |
| | కుమార్ | : | ..................................... |
| 3. | ప్రసన్న | : | సురేంద్ర రవికి పుస్తకాలు ఇచ్చాడా? |
| | శ్యామల | : | ..................................... |
| | రజని | : | ..................................... |
| 4. | గంగ | : | విమల ఉత్తరం రాయటం పూర్తిచేసిందా? |
| | ప్రభ | : | ..................................... |
| | భారతి | : | ..................................... |

**k**. Write the opposite forms of the following.

| | | | | | |
|---|---|---|---|---|---|
| వచ్చిఉండదు | x | ............... | అడగటం | x | ............... |
| కావచ్చు | x | ............... | అడిగినా | x | ............... |
| చూడగలడు | x | ............... | చేసి ఉంటాడు | x | ............... |
| తెలుస్తున్నది | x | ............... | తీసుకోకపోయినా | x | ............... |
| తోచటంలేదు | x | ............... | పాడకపోవటం | x | ............... |

**l**. Match the following.

| A | B | |
|---|---|---|
| 1. తెల్లవారింది | 4.00 a.m. | (     ) |
| 2. పొద్దెక్కింది | సుర్యాస్తమయం అయింది. | (     ) |
| 3. పొద్దుగూకింది | రాత్రి 10 గంటలు | (     ) |
| 4. పొద్దుపోయింది | ఉదయం 10 గంటలు | (     ) |
| 5. తెల్లవారుజాము | సూర్యోదయం అయింది. | (     ) |

**m**. Tick the most correct statement.

1. రవి ఆ బల్లను ఎత్తలేడు. – అంటే
   - అ. రవి బల్లను ఎత్తటం అనే పని జరగలేదు.
   - ఆ. రవికి బల్లను ఎత్తే శక్తి లేదు.
   - ఇ. రవి బల్లను నెట్టలేకపోయాడు.
2. పోలీసులు వచ్చారో లేదో దొంగలు పారిపోయారు. – అంటే
   - అ. దొంగలు పారిపోయారో లేదో పోలీసులు వచ్చారు.
   - ఆ. పోలీసులు రావటానికి ముందు దొంగలు పారిపోయారు.
   - ఇ. పోలీసులు రావటం, దొంగలు పారిపోవటం అనే వాటిలో ఏది ముందు జరిగిందో చెప్పలేము.
3. రవి ఈ సంవత్సరం పాసుకాకపోవచ్చు. – అంటే
   - అ. రవి ఈ సంవత్సరం పాసుకాడు అని గట్టిగా చెప్పవచ్చు.
   - ఆ. రవి ఈ సంవత్సరం పాసుకాలేడు.
   - ఇ. రవి ఈ సంవత్సరం పాసుకాడు అని గట్టిగా చెప్పలేం.

4. 'కమల నీ పుస్తకం తీసుకున్నదట' అని నేను నీకు చెప్పినప్పుడు –
   అ. కమల నీ పుస్తకం తీసుకోటం నేను చూశాను అని నువ్వు అనుకోవచ్చు.
   ఆ. కమల నీ పుస్తకం తీసుకోటం నేను చూశానో చూడలేదో నీకు తెలియదు.
   ఇ. కమల నీ పుస్తకం తీసుకున్నది అని ఎవరో నాకు చెప్పారు అని నువ్వు అనుకోవచ్చు.

## VOCABULARY

| | |
|---|---|
| తెల్లవారు | to dawn |
| పొద్దుగూకు | to set (as the sun) |
| సూర్యుడు | the sun |
| ఉదయించు | to rise (v. intr.) |
| పొద్దు | the sun |
| పొద్దుపొడుచ్ | to dawn |
| సూర్యోదయం | the sunrise |
| పొద్దెక్కు | to become bright (as the day) |
| పొద్దువాలు | to become evening decline (as the sun) |
| సుర్యాస్తమయం | the sunset |
| పొద్దుపో | to become dark (as in the late evening) |
| అస్తమించు | to sink below the horizon (v. intr.) |
| అర్థంకా | to be understood |
| తెల్లవారుజాము | early morning |
| జ్ఞానం | knowledge |
| వేళ | time |